Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 333 | హైదరాబాద్ | ఆదివారం | 18 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






## శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్డు, మెట్రో కనెక్టివిటీ



- ఫ్యూచర్ సిటీకి రోడ్డు, మెట్రో కనెక్టివిటీపై అధికారులతో చర్చించిన సిఎం రేవంత్
- ఔటర్ టు ఆర్ఆర్ఆర్ వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డు మ్యాప్ తయారు చేయాలి
- కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి
- అధికారుల సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం


**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17**

శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్డు, మెట్రో కనెక్టివిటీపై సిఎం రేవంత్ అధికారులతో చర్చించారు. ఈ రూట్ మ్యాప్ గురిం చి అధికారులు సిఎంకు వివరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేం దర్ రెడ్డిలు పాల్గొన్నారు. 'ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై' జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్‌పై ముఖ్యమ్ంర రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డు మ్యాప్ తయారు చేయాలని అధికారులకు సిఎం రేవంత్ సూచించారు.ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్లను అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సిఎం సూచించారు. రోడ్డు, మెట్రో మార్గాలకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పని చేయాలని సిఎం అధికారులతో పేర్కొన్నారు వీలైనంత త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

## 35 ఏళ్ల వరకు బీజేపీని ఎవరూ తాకలేరు: అమిత్ షా



**తెలంగాణ వీణ/ఢిల్లీ,ఆగస్టు 17:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బీజేపీ పదాధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జేపీ నడ్డాతో పాటు అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షా మాట్లాడుతూ.. దేశంలో మరో 25 ఏళ్ల పాటు బీజేపీదే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. మరో 35 ఏళ్ల పాటు ఎవరూ తాకలేరు అని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అయినా అధికారంలోకి రాగల సత్తా ఇప్పుడు బీజేపీ ఉందని అన్నారు. అంతకుముందు అమిత్ షాతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించారు.



## చట్టాలను గౌరవించే వ్యక్తిని.. మహిళా కమిషన్ ఎదుట హాజరవుతా.. : కేటీఆర్


**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** తెలంగాణ మహిళా కమిషన్ జారీ చేసిన నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరవుతానని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగతాల వివరాలను కమిషన్‌కు అందజేస్తానని చెప్పారు. తాను బహిరంగ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. మా మహిళా ఎమ్మెల్యేలపై సీఎం, నేతలు వ్యాఖ్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తాను చట్టాలను గౌరవించే వ్యక్తినని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కేటీఆర్‌కు మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.

## రాజీనామా చేసే ప్రసక్తే లేదు : కర్నాటక సీఎం



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** రాజీనామా చేసే ప్రసక్తే లేదని కర్నాటక సీఎం సిద్దరామయ్య తెలిపారు. భూ కుంభకోణం కేసులో సీఎం సిద్దరామయ్యను విచారించేందుకు గవర్నర్ గెహ్లాట్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.మైసూరు లేఅవుట్లో జరిగిన అవకతవకలపై సిద్దరామయ్యపై ఆరోపణలు వచ్చాయి. తాను ఏమీ తప్పు చేయలేదని, అందుకే రాజీనామా చేయడం లేదని సిద్దరామయ్య తెలిపారు. గవర్నర్ నిర్ణయం రాజ్యాంగం, చట్టానికి వ్యతిరేకంగా ఉందన్నారు. కోర్టులో తనను విచారిస్తారని, ఆ సమస్యను న్యాయంగానే పోరాడనున్నట్లు సీఎం చెప్పారు.ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చేందుకు పెద్ద కుట్ర జరుగుతున్నట్లు సీఎం సిద్దరామయ్య ఆరోపించారు. బీజేపీ ఇలాంటి ట్రిక్కులు ప్లే చేస్తోందని, ఢిల్లీ.. జార?ండ్ రాష్ట్రాల్లో ఇలాగే జరిగిందన్నారు. కర్నాటకలో కూడా ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరుగుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వం, బీజేపీ, జేడీఎస్ ఈ కుట్రలో భాగస్వామ్యం అయినట్లు తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ తనతో ఉన్నదని, క్యాబినెట్తో పాటు సర్కారు తనతోనే ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్సభ, రాజ్యసభ సభ్యులు కూడా తన వైపే ఉన్నట్లు చెప్పారు. రాజ్భవన్ను ఓ రాజకీయ పావుగా వాడుతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేతుల్లో గవర్నర్ ఓ తోలుబొమ్మలా వ్యవహరిస్తున్నట్లు సీఎం సిద్దరామయ్య తెలిపారు.

## దసరా నుంచి స్కిల్ యూనివర్సిటీలో బోధన : సీఎస్ శాంతికుమారి



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దసరా నుంచి కోర్సులు ప్రారంభించ నున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు.ప్రాథమికంగా ఆరు కోర్సులను ప్రారంభిస్తామని, ఆ తర్వాత క్రమంగా దాదాపు 20 కోర్సులను అందుబాటులోకి తెస్తామన్నారు. స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధివిధానాలు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై ఈరోజు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ శాశ్వత భవన నిర్మాణం జరిగే వరకు తాత్కాలిక భవనంలో తరగతులను నిర్వహిస్తామన్నారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా, నాక్ లేదా నిథమ్ కాలేజీల్లో తరగతులను నిర్వహిస్తామన్నారు. తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులను ప్రారంభిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140 కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు. డాక్టర్ రెడ్డీస్, అదానీ, సీఐఐ వంటి ప్రముఖ కంపెనీలు భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు. ఆయా కంపెనీలు పలు విభాగాలలో శిక్షణ ఇస్తాయన్నారు.



## సిద్ధిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

**తెలంగాణ వీణ/సిద్దిపేట:ఆగస్టు 17:** సిద్ధిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్ధరాత్రి కాంగ్రెస్ గుండాలు దాడి చేసి తాళాలు పగలగొట్టి, ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం దారుణమైన విషయమని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు మండి పడ్డారు. ఈ దాడి పట్ల తన ట్విట్టర్ లో హరీష్ రావు రెండు వీడియోలను పోస్టు చేశారు. ఈ దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే దుండగులను రక్షించడం మరింత శోచనీయమని ధ్వజమెత్తారు. ఒక ఎమ్మెల్యే నివాసంపైనే ఇంత దారుణంగా దాడి జరిగిందంటే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కాంగ్రెస్ మార్క్ పాలనకు నిదర్శనమని చురకలంటించారు. ఈ ఘటనపై డిజిపి చర్యలు తీసుకోవాలని హరీష్ డిమాండ్ చేశారు.

## మట్టి వినాయకులనే పూజించండి



## మైనింగ్ రంగాల్లో సింగరేణిని విస్తరించాలి

- సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై భట్టి సమీక్ష



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. అంబేద్కర్ సచివాలయంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై జరిగిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోందని.. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో లిథియం, అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలన్నారు. సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను, సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించా లన్నారు. ఇందుకు అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తి డీపీఆర్‌లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని విక్రమార్కకు వివరించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్‌లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి ఆరంభిస్తారని భట్టి ఆరా తీశారు. సమీక్షా సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ పాల్గొన్నారు.

## కమిటీ ఏర్పాటు చేస్తాం... సమ్మె విరమించండి: కేంద్రం




**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:ఆగస్టు 17:** కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా దేశ వ్యాప్తంగా నిరసన సాగిస్తున్న వైద్యులు తక్షణం సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచించింది. వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది.దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, వంటి వ్యాధులు ప్రబలు తున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది. అత్యవసరం కాని వైద్య సేవలను 24 గంటల పాటు నిలిపివేస్తున్నట్టు భారత వైద్య సంఘం (ఐఎంఎ) ప్రకటించడంతో దేశంలో అన్ని ఆస్పత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.

# 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు

**- విదేశీ పర్యటనపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పెట్టుబడుల ద్వారా 30,750 ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. 'దక్షిణ కొరియాలో దాదాపు 12 సంస్థలతో చర్చలు జరిపాం. ఏఐ, ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులపై చర్చించాం. మూసీ పునరుజ్జీవం కోసం కొన్ని అధ్యయనాలు చేశాం. మూసీ సుందరీకరణపై ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడితో చర్చించాం. రాష్ట్రంలో బయోడిజైర్ సిటీని ఏర్పాటు చేయాలని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని కోరాం' అని మంత్రి తెలిపారు.

# మంత్రి జూపల్లి కారుపై కాంగ్రెస్ వర్గాల దాడి

**తెలంగాణ వీణ/జోగులాంబ గద్వాల్,ఆగస్టు 17:** మంత్రి జూపల్లి కృష్ణారావు కారుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. జూపల్లి డౌన్ డౌన్ అంటూ నిరసన తెలిపారు. గద్వాల జిల్లాలో రిజర్వాయర్ల పరిశీలనకు వెళ్తున్న జూపల్లి కృష్ణారావు కారును సరిత వర్గీయులు అడ్డుకొని రాళ్లతో దాడికి దిగారు. బిఆర్ఎస్ ఎంఎల్ఏ బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు నిరసనగా దాడి చేశారు. సరిత తిరుపతయ్య ఇంటికి మంత్రి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేయడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మధ్యలోనే కారు దిగి తన ఇంటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# సీఎం రేవంత్‌తో మంత్రి పొన్నం భేటీ..



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పెట్టుబడుల కోసం అమెరికా, కొరియా పర్యటన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు.

# రుణమాఫీ కాని వారి కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్..




**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** తెలంగాణ ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఆగస్టు 15న విడుదల చేసిన మూడో విడతలో రూ.2 లక్షల రుణమాఫీ చేశారు. అయితే, రుణమాఫీ కాలేదని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి శుభవార్త అందించింది.అర్హత ఉన్నా.. రుణమాఫీ కోసం కాని రైతులకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఆధార్‌లో తప్పులుంటే.. ఆధార్‌కు బదులుగా ఓటరు లేదా రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌ను పరిగణనలోకి తీసుకోనున్నట్టు తెలిపింది. రేషన్ కార్డు లేకపోతే రైతుల కుటుంబాలకు సర్వే నిర్వహిస్తామన్నారు. బ్యాంక్ ఖాతాలో వ్యత్యాసాలను సరిచేయడానికి ఆధార్, పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. అసలు, వడ్డీ లెక్కలు సరిపోకపోతే ఇంటింటికీ వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి కొత్త మార్గదర్శకాలు జారీ చేస్తామని కాంగ్రెస్ ట్వీట్ చేసింది.

## కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శేరి సుభాష్..

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఎర్రవల్లిలోని తన నివాసంలో కలిసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# రాహుల్ ప్రధాని కావడం తథ్యం

**- ప్రభుత్వ కార్యక్రమాలను సోషల్ మీడియా తీసుకెళ్లాలి - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు**



**తెలంగాణ వీణ/సూర్యాపేట,ఆగస్టు 17:** 2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.ఈ తరంలో ప్రజలకు చేరువయ్యేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారని, కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎకరం ఎండిపోవడానికి వీల్లేదని, అందుకు ప్రతి లిఫ్ట్‌కు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# మట్టి వినాయకులనే పూజించండి

**- పర్యావరణ పరిరక్షణకు పాటుడపదాం**

**- అధికారులతో చవితి నిమజ్జనం, ఏర్పాట్లపై సమీక్ష**

**- లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తామని పొన్నం హామీ**




**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** వినాయక చవితి ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించింది. వినాయక చవితి, వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ విభాగాల అధినేతలతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. వినాయక చవితి, నిమజ్జనం ఏర్పాట్ల గురించి చర్చించామని మీడియాకు వివరించారు. వినాయక చవితి సందర్భంగా గతంలో లోపాలు జరిగాయని, ఆ లోటుపాట్లు లేకుండా ఈ సారి నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బోనాల పండగను ఘనంగా నిర్వహించామని.. అదేవిధంగా వినాయక చవితి పండగ, నిమజ్జనం జరిపిస్తామని వివరించారు. వినాయక చవితి, నిమజ్జనానికి సంబంధించి ప్రజా ప్రతినిధులు, గణెళిష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో వారం రోజుల్లో సమావేశం అవుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వినాయక చవితి అంటే గుర్తొచ్చేది ముంబై అని వివరించారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు పేరు ఉందన్నారు. హైదరాబాద్ నగర ఇమేజ్ పెంచేలా వినాయక చవితి, నిమజ్జనం జరిగేలా చూస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. వినాయక చవితిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అయ్యేలా చేస్తామని వెల్లడించారు. అందరిని కలుపుకొని పండుగను ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ఎక్కడా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు. మండపాలు ఏర్పాటు చేసుకునే వారంతా పోలీసులకు వివరాలు అందచేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలు పెట్టాలని మండపాల నిర్వాహకులకు మంత్రి సూచనలు చేశారు. హీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుంచి మట్టి విగ్రహాల పంపిణీపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, ఆర్ అండ్ బి తో పాటు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం హుస్సేన్ సాగర్‌లో జరుగుతోంది. ఖైరతాబాద్ మహా గణపతి సహా ఇతర వినాయకుల నిమజ్జనం ఇక్కడే చేస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో భారీ గణనాథులను రూపొందిస్తారు. ఇప్పటికే సాగర్ కలుషితం అయ్యింది. వినాయక నిమజ్జనం నేపథ్యంలో మరింత కలుషితం అవుతోందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు. సాగర్‌లో నిమజ్జనానికి గతంలో కోర్టు అనుమతించలేదు. ఇప్పటికిప్పుడు నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడం కష్టం అవుతోందని చెప్పడంతో గత ఏడాది అవకాశం కల్పించారు. వినాయక నిమజ్జనంపై ఈ సారి హైకోర్టు ధర్మాసనం ఏ విధంగా స్పందించనుందో చూడాలి. నిమజ్జనానికి సంబంధించి హైకోర్టు ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మరికొద్దిరోజుల్లో వినాయక చవితి రాబోతోంది. గణెళిషుడి పండగంటే అందరికీ ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. చిన్న వినాయకుడి విగ్రహాల నుంచి భారీ వినాయక విగ్రహాలతో కూడిన మండపాలను వాడ వాడలా ఏర్పాటు చేస్తుంటారు యువత. గణపతి బప్పా మోరియా అంటూ చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సావాంగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తుంటారు. ఈ క్రమంలో గణెళిష్ ఉత్సవాలు (ఉజీని।బఠ ÷బి।బబితిలజీ) రాబోతున్న తరుణంలో శనివారం నాడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో (అనీపపజీనిట అనీనిబిసనీ అ।నిబి।స,) ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# తుంగభద్ర 19వ గేటు బిగింపు పూర్తి

**- యుద్ధప్రాతిపదికన పూర్తిచేసిన నిపుణులు**

**- బృందాన్ని అభినందించిన మంత్రి నిమ్మల**



**తెలంగాణ వీణ/కర్నూలు,ఆగస్టు 17:** తుంగభద్ర డ్యామ్ దగ్గర 19వ తాత్కాలిక గేటు బిగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రెండు, మూడవ ఎలిమెంట్‌లు ఇంజనీర్లు అమర్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... తుంగభద్ర డ్యామ్ కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ 60లీ4 మొదటి బిట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసిన నిపుణుల శ్రమ ఫలించిందన్నారు. చరిత్రలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో స్టాప్ లాగ్ గేటును ఏర్పాటు చేసిన ప్రక్రియ ఇది మొదటిసారన్నారు. గల్లంతైన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. పనులు చేపట్టిన 24 గంటలలోపే 5 బ్లాక్‌ల్లో స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అధికారులు విజయవంతంగా అమర్చారు. 4 అడుగుల ఎత్తు, 60 అడుగుల వెడల్పుతో స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అమర్చి వృథాగా పోతున్న నీటిని పూర్తిగా అడ్డుకున్నారు. తుంగభద్ర బోర్డు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ అధికారులు ఉమ్మడి కృషి ఫలితంగా డ్యామ్‌లోని నీటిని వృథాగా వెళ్లకుండా అడ్డుకున్నారు. డ్యాంల గేట్ల తయారీలో నైపుణ్యం ఉన్న సాగునీటి నిపుణులు కన్నయ్య నాయుడు ఈ బృందానికి నాయకత్వం వహించారు.తుంగభద్ర నుంచి గత నాలుగు రోజులుగా 45 టీఎంసీల నీరు కిందకు వృథాగా వెళ్లింది. మరింత నీరు దిగువకు పోకుండా యుద్ధప్రాతిపదికన రెండు ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకోవడంలో సఫలమయ్యారు. స్టాప్‌లాగ్ నిర్మాణ ఖర్చుల కోసం రూ. 5 కోట్ల నిధుల వినియోగానికి తుంగభద్ర పాలకమండలి అనుమతి ఇచ్చిందని అధికారులు తెలిపారు. మిగిలిన నాలుగు బిట్‌ల అమరిక పూర్తయితే 70 టీఎంసీల నీటిని సముద్రంపాలు కాకుండా కాపాడుకోగలుగుతామన్నారు. తుంగభద్ర గేటు మరమ్మతులను విజయవంతంగా పూర్తి చేసే నిపుణుల రిస్క్ టీంకు సారథ్యం వహించేలా అత్యంత నిపుణత కలిగిన కన్నమ నాయుడుకు బాధ్యతలు అప్పగించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుకు నిదర్శనమని మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. మూడు రోజుల క్రితమే తుంగభద్ర జలాశయంలో తుంగభద్ర జలాశయంలో గల్లంతైన గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఏర్పాటుకు పనులు మొదలయ్యాయి. తుంగభద్ర 19వ నెంబర్ గేట్ వద్ద డ్యామ్ వద్ద అధికారులు పూజలు చేసి పనులను మొదలుపెట్టారు. కన్నయ్యనాయుడు పర్యవేక్షణలో జలాశయ అధికారులు కొట్టుకుపోయిన గేటు స్థానంలో స్టాప్ లాగ్ గేటును అమర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఈనెల 10న రాత్రి డ్యామ్ 19వ గేటును ఎత్తుతుండగా చైన్‌లింక్ తెగిపోవడమే ఇందుకు కారణం. ఆ గేటు వద్ద వరద ప్రవాహ ఉధృతి పెరిగి ప్రాజెక్టుకు మరింత ప్రమాదం వాటిల్లకుండా ఉండేందుకు మిగిలిన 32 గేట్లను 2 నుంచి 3 అడుగుల మేర ఎత్తి 1.10 లక్షల క్యూసెక్కుల మేర అధికారులు విడుదల చేశారు.

# ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం రిమోట్ రెఫరెన్సింగ్ విధానం

**- పైలట్ ప్రాజెక్టుగా పోలీసు శాఖ, ఆర్టీసీ భూముల సంరక్షణకు చర్యలు**

**- దశల వారీగా ఎండోమెంట్స్, వక్ఫ్ భూములు సహా ఇతర శాఖల భూముల సంరక్షణ కోసం చర్యలు**

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడి**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్టు 17:** రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల భూములు, ఇతర స్థిరాస్తులను జియో రెఫరెన్సింగ్ మ్యాపింగ్ ద్వారా సంరక్షించనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి వెల్లడించారు. శనివారం ఖైరతాబాద్‌లోని తెలంగాణ రిమోట్ ఏజెన్సీ సెంటర్ (టీజీ రాక్) సంస్థ కార్యక్రమాలను ఉన్నతాధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల భూములు, ఇతర స్థిరాస్తులు నిరంతరంగా దురాక్రమనకు గురవుతున్నాయని, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూముల సంరక్షణ ఏకైక లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా పోలీసు శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) భూములు, ఇతర స్థిరాస్తుల సంరక్షణ కోసం జియో రిఫరెన్సింగ్ మ్యాపింగ్ పద్ధతిని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎండోమెంట్స్, వక్ఫ్ భూములు, ఇతర శాఖల భూముల సంరక్షణ కోసం ఇదే విధానాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ప్రభుత్వ భూముల జోలికి ఎవరూ రాలేని పరిస్థితిని తీసుకుని వచ్చేందుకే జియో రిఫరెన్సింగ్ పద్ధతిని అనుసరిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ భూముల జోలికి ఎవరైనా వస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. జిహెచ్ఎంసి పరిధిలో స్థిరాస్తుల వివరాల సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేట్ సంస్థలకు ఈ బాధ్యత అప్పగించ వద్దన్న విషయాన్ని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. అటవీ శాఖలో మొక్కల సంరక్షణ కోసం వినియోగించే జియో టాకింగ్ బాధ్యతలను ప్రభుత్వ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు అప్పగించాలని, ఈ విషయాన్ని పిసిసిఎఫ్ డోబ్రియాల్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

**- విధులు బహిష్కరించి నిరసనలు..ధర్నాలు**

**- కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు**

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 17:** కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్ట్రాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశశ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా శనివారం 24 గంటలపాటు వైద్య సేవల బంద్ చేయాలని నిర్ణయించాయి వైద్య సంఘాలు. అత్యవసర సేవలు మినహా అన్ని ఆరోగ్య సేవలు, సాధారణ సేవలు శస్త్రచికిత్సలు శనివారంఉదయం 6 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే అటెండ్ అవ్వాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెల్లడించింది. ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మెడికల్ సిబ్బంది సైతం తమ సంఘీభావం ప్రకటించి ఓపీ సేవలను నిలిపివేశారు.ఈ క్రమంలో ఓపీ సేవలు నిలిచిపోవటంతో దేశవ్యాప్తంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నిరసన ద్వారా వైద్యులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు.వైద్యులకు కేంద్ర రక్షణ చట్టం అమలు చేయాలని, కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో బాధితురాలికి తక్షణ న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు.సెక్యూరిటీ ఆడిట్, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో అమర్చిన కెమెరాల పూర్తి నివేదిక ఇవ్వాలని డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు తమ సమస్యల పరిష్కారం కోసం వైద్య సేవలను నిలిపివేస్తుంటారు. కానీ కోల్‌కతా ఘటనపై ప్రయివేట్ ఆసుపత్రుల వైద్యులు 24 గంటల పాటు ఓపీ సేవలను నిలిపివేశారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు తెలంగాణలో అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోతాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తోంది. కోల్‌కతా ఘటన అత్యంత హేయమని, బాధ్యులను ఇప్పటిరవకు గుర్తించకపోవడం, వైద్యులకు తగిన భద్రత, రక్షణ లేకపోవడం అన్యాయమని ఐఎంఏ నాయకులు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్‌లోని ధర్నాచౌక్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా పలు పట్టణాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది నిరసన ప్రదర్శనలు చేశారు. కోల్‌కతా ఘటనపై సీబీఐ విచారణను వేగవంతం చేసి నిందితులందరినీ అరెస్ట్ చేయాలని వైద్య సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఐఎంఏ పిలుపుతో శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు ఓపీ సేవలను నిలిపి వేస్తున్నట్లు రాష్ట్రంలోని ప్రధాన కార్పొరేట్ ఆసుపత్రులు ప్రకటించాయి. అపోలో, కిమ్స్, స్టార్, యశోద, రెయిన్‌బో, కిమ్స్ సన్షైన్ ఆసుపత్రులు సహా వివిధ ఆసుపత్రుల్లో 24 గంటలపాటు ఓపీ ఉండబోదని, ఎమ్జంన్సీ సేవలు అందిస్తామని వెల్లడించాయి.

# సివిల్ అధికారుల పేరుతో డ్రామాలు

**- గతంలో అధికారులను వేధించన ఘనత జగన్‌దే**

**- తెదేపా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శలు**

**- వైకాపాలో పరాకాష్టకు మద్యం అక్రమాలు: జివి**

**తెలంగాణ వీణ/గుంటూరు,ఆగస్టు 17:** సివిల్ సర్వీస్ అధికారుల పేరిట వైకాపా, జగన్ డ్రామాలు ఆడుతున్నారని తెదేపా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అణచివేసిందే జగన్ అని మండిపడ్డారు. నాటి సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం విషయంలో ఏం చేశారో గుర్తులేదా? అని ప్రశ్నించారు. వైకాపా హయాంలో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీవీ ఐదేళ్లు పోస్టింగ్ కోసం పోరాడారని గుర్తుచేశారు. సివిల్స్ అధికారుల సర్వీస్ రిజిస్టర్లు జగన్ వద్దే పెట్టుకుని వేధించారని ఆరోపించారు. ఎంపీని లాకప్‌లో హింసించిన అధికారులపై చర్యలు తీసుకోకూడదా? అని ప్రశ్నించారు. వైకాపా హయాంలో చేసిన తప్పులపై వారే సిగ్గుతో తల దించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తప్పుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం తమ ప్రభుత్వ నిర్ణయమని ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఇదిలావుంటే మద్యం అక్రమాలకు జగన్ మూల్యం చెల్లించుకోక



తప్పదని తెదేపా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. కల్తీ, నాసిరకం మద్యంతో 30 వేల మందికిపైగా ప్రాణాలు తీశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం మద్యం విధానాన్ని సంస్కరించాలని చూస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో రూ.1.24 లక్షల కోట్ల మద్యాన్ని నగదు రూపంలో అమ్మారన్నారు. డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని ప్రజల గొంతులో విషం పోశారని మండిపడ్డారు. జగన్, విజయసాయిరెడ్డి, వాసుదేవరెడ్డి, మిథున్‌రెడ్డి పాపాలు అన్నీఇన్నీ కావని పేర్కొన్నారు. దిల్లీ, ఛత్తీస్‌గఢ్ కుంభకోణాలు చిన్నబోయేలా వైకాపా హయాంలో మద్యం అక్రమాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నికలలో వైసీపీ కాళ్లు, కీళ్లు విరగ్గొట్టి మూల కూర్చోబెట్టినా జగన్‌లో ఇంకా బుద్ధి రాలేదంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ రాక్షస మద్యం విధానం సంస్కరించాలని చూస్తుంటే తప్పుడు ప్రచారామా అంటూ విరుచుకుపడ్డారు. జగన్ కల్తీ, నాసిరకం మద్యంతో 30 వేల మందికి పైగా ప్రజల ప్రాణాలు తీశారన్నారు. అయిదేళ్లలో రూ.1.24లక్షల కోట్ల మద్యాన్ని జగన్ నగదు రూపంలోనే అమ్మారన్నారు. రాష్ట్రంలోని డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని ప్రజల గొంతుల్లో విషం పోశారని మండిపడ్డారు.జగన్, విజయసాయిరెడ్డి, వాసుదేవరెడ్డి, మిథున్‌రెడ్డి పాపాలు అన్నీఇన్నీ కావన్నారు. ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ కుంభకోణాలు చిన్నబోయేలా వైసీపీ హయంలో మద్యం అక్రమాలు జరిగాయన్నారు. మద్యం విధానంలో మార్పులతో కూసాలు కదులుతాయానే జే-గ్యాంగ్‌లో కలకలం చెలరేగుతోందన్నారు. చిప్పకూడు తినడం అర్థమై కావాలని కూటమి ప్రభుత్వంపై సాక్షిలో తప్పుడు కథనాలు రాస్తున్నారంటూ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తి అవుతుందా?

**- రుణమాఫీకి ఎగనామం పెట్టి ఎదురుదాడి చేస్తారా - సిఎం రేవంత్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ విమర్శలు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలి దొంగే దొంగ అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీకి ఎగనామం పెట్టి మొత్తం రుణమాఫీ చేసినట్లు ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. 'పాక్షికంగా చేసిన.. తప్పైంది అని క్షమాపణ చెప్పు. నోరు బిగ్గరగా చేసినంత మాత్రాన నిన్ను బీఆర్ఎస్ వదిలి పెట్టదు. కేబినెట్‌లో 31వేల కోట్లు అన్నారు. బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు పెట్టారు. తీరా రూ.17933 కోట్లు మాత్రమే ఇచ్చి 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు.రూ.14వేల కోట్లు కోత పెట్టి రుణమాఫీ పూర్తి అయ్యింది అంటున్నారు. సీఎం నీది నోరా? మోరా? రైతుల సంఖ్య 47లక్షలు అని చెప్పి 22లక్షల మంది రైతులకు మాత్రమే చేశారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదు. ఇంకా సిగ్గులేకుండా రుణ మాఫీ చేశామని సంకలు గుద్దుకుంటున్నరని అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. తాము 17వేల కోట్లతో లక్ష రుణమాఫీ చేస్తే 36లక్షల మంది రైతులకు రుణ మాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తిగా ఎలా అవుతుందని మాజీమంత్రి ప్రశ్నించారు. రేవంత్ ఎక్కడకు చెబితే అక్కడకు వస్తా.. ప్లేస్ నువ్వే డిసైడ్ చెయ్.. సంపూర్ణ రుణమాఫీ అయిందో? లేదో? రైతులనే అడుగుదాం? నీ చరిత్ర ఏందో నా చరిత్ర ఏందో ప్రజలకు తెలుసు. మాట తప్పే చరిత్ర నీది? కొడంగల్‌లో ఓడితే రాజీనామా చేస్తా అని చెప్పి మాట తప్పింది నువ్వు తెలంగాణ కోసం మాట మీద నిలబడి రాజీనామా చేసిన చరిత్ర నాది. ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన.. కానీ రుణమాఫీ కూడా సంపూర్ణంగా కాలేదు. రేవంత్ రెడ్డి ఎనిమిది నెలల ప్రయాణం మోసం. రైతు బంధు ఎగ్గొట్టి రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదల చేయండి రుణాలు తీసుకున్న మొత్తం రైతుల సంఖ్య ఎంత, రుణమాఫీ అయిన రైతుల సంఖ్య ఎంతనో పూర్తి వివరాలు బయట పెట్టాలిరేవంత్ పరిపాలనలో ఎ÷-లాప్ రేవంత్ తొండిలో తోపు బూతులు తిట్టడంలో టాప్.. రుణమాఫీ చేయనందుకు రాజీనామా చేయాల్సింది నువ్వే.. సిగ్గులేకుండా నన్ను రాజీనామా చేయమంటున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల మీద ఒట్టేసి చెప్పారని.. చివరకు దేవుళ్ళను కూడా మోసం చేశారన్నారు. ఆ పాపం ఊరికే పోదన్నారు. రేవంత్ పాపం ప్రజలకు శాపం కావద్దని తానే ఆ దేవుళ్ళ వద్దకు వెళతానన్నారు. పాపత్ముని క్షమించు, మా ప్రజలను హానీ చేయొద్దని దేవుళ్ల వద్దకు వెళ్లి మొక్కుకుంటా. సీఎం నన్ను బాడి షేమింగ్ చేస్తున్నారు. అది విజ్ఞతేనా?.. ప్రశ్నించే వాళ్లు చావాలని కోరుకుంటున్నారు. రేపు చంపడానికి కూడా వెనకాడరని అనుమానం ఉంది. అయినా మేం భయపడడం. నన్ను ప్రశ్నించే నైతిక అర్హత రేవంత్ రెడ్డికి లేదు. నువ్వు తప్పు చేసి మమ్మల్ని ప్రశ్నిస్తున్నావ్. త్వరలోనే రైతుల పక్షాన బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటిస్తుంది అని వెల్లడించారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేయలేదని నేను ప్రశ్నించా. ఆగస్టు15లోపు చేస్తానని మరో తేదీ చెప్పునవ్. ఆగస్టు 15వరకు కూడా పూర్తి చేయలేదు. భౌతిక దాడులకు పురిగొల్పుతున్నారు. కాంగ్రెస్ గుండాలతో నా క్యాంప్ ఆఫీసుపై దాడి చేయించారు. ఇలా దాడులు చేస్తే పెట్టుబడులు వస్తాయా? మేము అధికారంలో ఉన్నపుడు దాడులు చేస్తే ఉండేవారా అంటూ హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.



## అమెరికాలో రోడ్డు ప్రమాదం: తెలుగు విద్యార్థి మృతి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** మేడ్చల్ మల్కాజ్ గిరికి చెందిన ఓ విద్యార్థి అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధవారం చనిపోయాడు. తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా తీసుకరావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు భారత ఎంబసీ అధికారులను తల్లిదండ్రులు కోరుతున్నారు. మౌలాలీలోని కెపిహెచ్‌బి కాలనీలో కొత్తూరు సత్యనారాయణ నివసిస్తున్నారు. సత్యనారాయణ తన కుమారుడు రంజిత్‌ను ఉన్నత చదువుల కోసం అమెరికాకు పంపాడు. రంజిత తన స్నేహితుడు విజయ్‌తో కలిసి అట్లాంటాలో ఉంటున్నారు. అగస్టు 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో రంజిత్ మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా తీసుకురావాలని అట్లాంటాలో ఉన్న భారత ఎంబసీ అధికారులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రంజిత్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు సహాయ సహకారాలు అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు కొత్తూరు సత్యనారాయణ కన్నీంటితో వేడుకుంటున్నాడు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర యంత్రాంగాలు స్పందించి మృతదేహాన్ని త్వరగా తీసుకరావాలని స్థానికులు, బంధువులు కోరుతున్నారు.

## బస్సు కిందకు దూసుకెళ్లిన స్కూల్ ఆటో విద్యార్థి మృతి...

**- డ్రైవర్ పరిస్థితి విషమం**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** హైదరాబాద్‌లోని హబ్సిగూడలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూల్ పిల్లల ఆటో ఆర్టీసీ బస్సు కిందికి దూసుకెళ్లడంతో పదో తరగతి విద్యార్థిని మృతిచెందగా, ఆటో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నది. శనివారం ఉదయం హబ్సిగూడ మెట్రో స్టేషన్ వద్ద స్కూల్ ఆటోను ఓ ట్రక్కు ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో.. ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కిందికి దూసుకెళ్లింది. ఆటోలో ఉన్న సాత్విక అనే విద్యార్థిని, డ్రైవర్ ఎల్లయ్య తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్రేన్ సహాయంతో ఆటోను వెలికితీశారు. క్షతగాత్రులను నాచారంలోని ఓ ప్రవైవేటు దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో సాత్విక మరణించింది. ఆటో డ్రైవర్ ఎల్లయ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైకాపాకు ఆళ్ల నాని రాజీనామా

**- వ్యక్తిగత కారణాలని వివరణ**

**తెలంగాణ వీణ/ఏలూరు,ఆగస్టు 17:** మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని వైఎస్ జగన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసేశారు.



గతంలో పార్టీ పదవులకు మాత్రమే రాజీనామా చేసిన ఆళ్ల నాని.. ఇప్పుడు ఏకంగా పార్టీకే రిజైన్ చేశారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేసినట్లు ఆళ్ల నాని ప్రకటించారు. ఇదే విషయమై ఆళ్ల నాని మీడి యాతో మాట్లాడారు.. గతంలో పార్టీ పదవులకు, ఇప్పుడు పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అప్పుడు, ఇప్పుడూ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాదు.. ఏలూరులో వైసీపీ కార్యాలయాన్ని కూల్చివేసినట్లు నాని తెలిపారు. కార్యాల య స్థలం లీజు ముగిసిందని.. దాంతో స్థలాన్ని యజమానికి అప్పగించామన్నారు. స్థల యజమాని అనుమతితోనే కార్యాల యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించామని చెప్పారు. పార్టీ కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను కూల్చివేశామని ఆళ్ల నాని చెప్పుకొచ్చారు.

## బోర్డు తిప్పేసిన మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ

**- కోట్లు వసూలు చేసి ఆఫీస్కు తాళం**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** మాదాపూర్‌లో మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. అయ్యప్ప సొసైటీలో ఫైద్రే అప్ కన్సల్టెన్సీ కంపెనీ దాదాపు 200 మంది నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి నుంచి రూ.1.50లక్షల చొప్పున వసూలు చేసి.. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించింది. శిక్షణ అనంతరం ప్లేస్‌మెంట్ ఇప్పించినట్టు నమ్మించి జీతాలు ఇవ్వకుండా మోసం చేసింది. కార్యాలయానికి ఉన్న పళంగా తాళం వేయడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కంపెనీకి బెంగళూరు, విజయవాడలో కేంద్రాలు ఉన్నట్టు సమాచారం.

# అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు: డీసీ ముకుందారెడ్డి


కాప్రాలో విచ్చల విడిగా వెలుస్తోన్న షెడ్ల నిర్మాణాలు....

- చోద్యం చూస్తోన్న అధికారులు - చక్రం తిప్పుతోన్న చోట నేతలు...

తెలంగాణవీణ/కాప్రా: కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విచ్చలవిడిగా బారీషెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదనే ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతోనే బారీ షెడ్ల నిర్మాణాలు వెలుస్తోన్నాయనే ఆరోపనలున్నాయి. ఇక్కడి షెడ్ల నిర్మాణాలను అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాప్రా కందిగూడ సమీపంలో, పద్మశాలి టౌన్షిప్, గాంధీనగర్, గురురాఘవేంద్రకాలనీ తదితర ప్రాంతాల్లో షెడ్ల నిర్మాణాలు జోరుగా వెలుస్తున్నాయి. అయితే వీటిలో కొన్ని షెడ్ల నిర్మాణాలకు చోటా నేతలే కీలకంగా మారి అన్ని తామే చూసుకుంటామంటూ చక్రం తిప్పుతున్నారు. అధికార పార్టీ నాయకులే అక్రమ నిర్మాణాలకు, బారీ షెడ్లకు అండగా నిలుస్తున్నాడనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా వెలుస్తోన్న షెడ్లపై తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



**తెలంగాణవీణ/కాప్రా:** నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుందారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని కమలానగర్ లోని అక్రమ నిర్మాణాన్ని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు. అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపిక్షించేది లేదన్నారు.అయితే నిర్మాణం పూర్తి స్థాయిలో చేపడితే తప్ప అధికారులకు అక్రమ నిర్మాణం గురించి తెలియ లేదా ? ప్రారంభ దిశలోనే నిర్మాణాన్ని అడ్డుకోవాల్సింది పోయి పూర్తయే వరకు అధికారులకు ఇక్కడి అక్రమనిర్మాణం గురించి తెలియకపోవటం శోచనీయమనీ పలువురు విమర్శిస్తున్నారు.

**షెడ్ల నిర్మాణాలపై చర్యలేవి.....**

కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ షెడ్ల నిర్మాణాలు విచ్చల విడిగా కొనసాగుతున్న వాటిని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నానే విమర్శలున్నాయి. సర్కిల్ పరిధిలోని గురురాఘవేంద్రకాలనీ, గాంధీనగర్, పద్మశాలి టౌన్ షిప్, కందిగూడ ప్రాంతాల్లో వెలుస్తున్న షెడ్లపై అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల అంతర్యమేమిటోననే ఇట్లే అవగత మైతు ఒదని స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు నాయకుల కనుసన్నల్లోనే పనిచేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు, షెడ్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కాం

## - ఇరుకున్న పడ్డ సిఎం సిద్ధరామయ్య
## - ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఆమోదం

**తెలంగాణ వీణ/బెంగళూరు,ఆగస్టు 17:** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కాం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రస్తుతం ఇబ్బందుల్లో పడ్డారు. ఆయనను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పుడు ఆయనపై కేసు నమోదు చేయనున్నారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే భూ కేటాయింపుల్లో సీఎం సిద్ధరామయ్య అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. అంతేకాదు ఈ కేసులో గవర్నర్ ఇటీవల ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షోకాజ్ నోటీసు పంపించారు. సిద్ధరామయ్యపై ఆర్‌టీఐ కార్యకర్త టీజే అబ్రహం కేసు దాఖలు చేశారు. అవినీతి నిరోధక చట్టం కింద సీఎంపై విచారణకు అనుమతి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఆ క్రమంలో సీఎంను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి ఇవ్వాలని కోరారు. ఆయన ఆమోదం లేకుండా సీఎంపై కేసు పెట్టలేమని అందుకే అవినీతి



నిరోధక చట్టం కింద సీఎంపై కేసు నమోదు చేయాలని అబ్రహం గవర్నర్‌ను డిమాండ్ చేశారు. సిద్ధరామయ్య, ఆయన భార్య, కుమారుడు, ముడా కమిషనర్‌పై కూడా కేసు నమోదు చేయాలని అబ్రహం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ముడా కుంభకోణంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కుంభకోణంలో సిద్ధరామయ్య దంపతులు లబ్ది పొందారని తెలుస్తోంది. 2021లో ముడా అభివృద్ధి కోసం మైసూరులోని కేసరే గ్రామంలో సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతి నుంచి 3 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. ప్రతిఫలంగా ఆమెకు దక్షిణ మైసూర్‌లోని విజయనగర్‌లో భూమిని కేటాయించారు. విజయనగరంలో భూమి ధర కేసరెలో భూమి కంటే చాలా ఎక్కువ కావడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీంతో ముడా ద్వారా ఈ భూముల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి.అంతేకాదు 2023 అసెంబ్లీ ఎన్నికల అఫిడవిట్‌లో తన భార్య యాజమాన్యాన్ని వెల్లడించడంలో సిద్ధరామయ్య విఫలమయ్యారని ఆర్టీఐ కార్యకర్త అబ్రహం తన ఫిర్యాదులో ఆరోపించారు. వాస్తవానికి ఓజఆం కర్ణాటక రాష్ట్ర స్థాయి అభివృద్ధి సంస్థ. పట్టణాభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ ఏజెన్సీ పని. దీంతో పాటు ప్రజలకు అందుబాటు ధరల్లో ఇళ్లను అందించాలి. కానీ సీఎం భార్యకు ఎక్కువ ధర ఉన్న భూమిని అప్పగించడంపై బీజేపీతోపాటు పలువురు నేతలు ప్రశ్నిస్తున్నారు.

# ఫ్యూచర్ సిటీకి అనుగుణంగా సౌకర్యాలు



## - ముచ్చెర్లకు మెట్రోను విస్తరించే ఆలోచన

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయనున్న ముచ్చర్ల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై సాధ్యాసాధ్యాలు ఎలా ఉంటాయో అన్న అధ్యయనం అప్పుడే ప్రారంభించింది. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీగా ప్రపంచానికి రేవంత్ సర్కారు పరిచయం చేసింది. ఫ్యూచర్ సిటీగా చెబుతున్న ముచ్చర్ల ప్రాంతానికి అన్ని సౌకర్యాలు కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా మెట్రోను కూడా అక్కడి వరకు విస్తరించాలని ఆలోచిస్తోంది. ఇది ఎంత వరకు సాధ్యం, ఏ మార్గంలో ఇది సాధ్యమనే విషయాలపై అధ్యయనం చేయాలని నిర్ణయానికి అధికారులు వచ్చారు. ౧÷ట్రో రెండో దశ విస్తరణ పక్రియ వేగంగా సాగుంది. ఈ విస్తరణ ముచ్చర్ల వరకు చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు విస్తరణ ప్రణాళికలు రెడీ చేస్తున్నారు. శంషాబాద్ వరకు మెట్రో విస్తరించాలని ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పుడు ఆది ముచ్చర్ల వరకు పొడిగించాలని ఎలాన్ చేస్తున్నారు. ముచ్చర్ల వరకు మెట్రో విస్తరిస్తే జరిగే పరిణామాలు, ఫీజిబులిటీ, అలైన్మెంట్, రూట్, భూసేకరణ ఇలా ప్రతి అంశంపై అధికారులు క్షణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. అన్నింటినీ పరిశీలించిన తర్వతా రెండో దశ విస్తరణలో భాగంగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నారు. ముచ్చర్ల వరకు మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లైతే ఇప్పటి వరకు అనుకున్న విస్తరణ మరింతగా పెరిగిచే ఛాన్స్ ఉంది. ఇప్పటి వరకు 78.5 కిలోమీటర్ల మేర విస్తరించాలని అనుకున్నారు. కానీ ఇందులో ముచ్చర్ల చేరితే మాత్రం అంచనా వ్యయం, కిలోమీటర్లు పెరగొచ్చు. పది కోట్ల వరకు ఖర్చు అంచనా పెరగొచ్చని అంటున్నారు. ఎందుకంటే శంషాబాద్ నుంచి ముచ్చర్లకు మెట్లో నడపాలంటే మరో 35 కిలోమీటర్లు అదనంగా ట్రాక్ వేయాల్సి ఉంటుంది. శంషాబాద్ నుంచే కాకుండా నగరంలోని ఇతర మెట్రో మార్గాల నుంచి కూడా ముచ్చర్లకు వెళ్లేలా ఎ÷-లాన్ చేస్తున్నారు. ముచ్చర్లలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం ప్రభుత్వం భారీగా ఎ÷-లాన్ చేస్తోంది. ఇక్కడ దాదాపు 20 వేల ఎకరాలను సేకరించింది. దాన్ని వివిధ జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తోంది. ఐటీ హబ్‌లు, స్పోర్ట్స్ మైదానాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, పర్యాటకం, వినోదం అన్నింటికీ ఇక్కడ స్థానం ఉండేలా ఎలాన్ చేస్తోంది ప్రభుత్వం. ఈ మధ్య అమెరికా వెళ్లిన రేవంత్ రెడ్డి టీం ఈ ముచ్చర్లలో కట్టబోయే సిటీనే ఎక్కువగా ప్రమోట్ చేశారు. ఏఐ టెక్నాలజీతో నిర్మించబోతున్న నగరంగా చెప్పుకొచ్చారు. అందుకే అన్ని మౌలిక సదుపాయాలు అక్కడ ఉండేలా ముఖ్యంగా ట్రాన్స్‌పోర్టు సమస్య లేకుండా ఉండేందుకు ఎలాన్ చేస్తున్నారు.

# శ్రావణంలో దానధర్మాలు (ఆధ్యాత్మిక చింతన )

**తెలంగాణ వీణ/తిరుమల,ఆగస్టు 17:** శ్రావణమాసంలో దానధర్మాలకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. ముఖ్యంగా పేద మహిళలకు వస్త్ర దానం చేస్తే శ్రావణ మాసంలో లక్ష్మీదేవి ఆశీస్సులు కలుగుతాయని నమ్మిక. అలాగే కన్నె పిల్లలను ఇంటికి ఆహ్వానించి వారికి భోజనం పెట్టడం ద్వారా శుభం జరుగుతుంది.శ్రావణ మాసం అంటే శుభ మాసం. శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటారు, నభో అంటే ఆకాశం అని అర్థం. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవా రాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవి.ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి ,నాగ పంచమి పుత్రాదా ఏకాదశి ,దామోదర ద్వాదశి ,వరాహ జయన్తి ఇలా అనేక పండుగలు వస్తాయి. శ్రావణ మాసం చంద్రుడి మాసం కూడా, చంద్రుడు మనఃకారకుడు. అంటే సంపూర్ణముగా మన స్సు మీద ప్రభావము చూపే మాసము.ఈ మాసమందు రవి సంచరించు నక్షత్రముల ప్రభావము చంద్రుని మూలకముగా మన మీద ప్రభావం చూపును. చంద్రుని చార నుంచి జరగబో వు దుష్ఫలితాలను నివారించుటకు, మంచి కలిగించుటకు, ధర్మాచరణములను పండుగగా ఆచరించడం నియమమైనది. మనస్సు మీద మంచి ప్రభావము ప్రసరించి పరమార్థము వైపు మనస్సును త్రిప్పుకొని మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వలన కలిగే అస్తవ్యస్త అనారోగ్యముల నుండి తప్పించుకొ నుటకు, మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం శ్రావణ మాసంలో వచ్చే పండుగలలోనిర్దేశిరచినఆచారాలను పాటించడం ముఖ్యోద్దేశమైనది.

# చీకటి జీవోలతో దోచుకున్న ఘనులు

## - బిఆర్ఎస్‌పై మండిపడ్డ ఎంపి చామల



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 17:** అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే రుణమాఫీ చేశామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎందుకు రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. 2018లో మరోసారి రుణమాఫీ మాట ఇచ్చి మర్చిపోయారని విమర్శించారు. 2023 వరకు రైతులు వారికి గుర్తురాలేదని చెప్పారు. భారాస హయాంలో మీరిచ్చిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదు. రాజీనామా చేయాలని హరీశ్‌రావును అడిగితే నాటకాలాడుతున్నారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రజలకు మీరు మంచి చేసి ఉంటే ఎన్నికల్లో భారాసను ఎందుకు ఓడించారు? మీ ప్రభుత్వంలో చీకటి జీవోలిచ్చి ఎంత కొల్లగొట్టారో తెలుసుకునేందుకే మాకు నెల రోజులు పట్టిందని చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

# 19న సూపర్ మూన్ దర్శనం

## - కేవలం అమెరికా వాసులకే అదృష్టం

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 17:** అరుదైన సూపర్ మూన్ 2024 ఆగస్టు 19న కనిపించబోతున్నది. సోమవారం ఈ సంపూర్ణ చందగ్రహణం కనిపించనున్నది. అమెరికాలో సంపూర్ణ చందగ్రహనాన్ని అనేక పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా సూపర్ మూన్, బ్లూమూన్, స్టర్జన్ మూన్ అని రకరకాలుగా పిలుస్తుంటారు. 'సూపర్' అనేది చంద్రుడి భ్రమణాన్ని సూచిస్తుంది. ఈ నెలలో చంద్రుడు భూమికి కాస్త దగ్గరగా రాబోతున్నాడు. అప్పుడు కాస్త పెద్దగా, ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. భారీ ఖగోళ విశేషం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న వారందరికీ ఇదో శుభవార్త. ఇంతకు ముందు నివేదించినట్లుగా, ఈ సంవత్సరం మనం వరుసగా నాలుగు సూపర్‌మూన్‌లను చూస్తాము. నాలుగింటిలో మొదటిది ఆగస్టు 19న సోమవారం మధ్యాహ్నం 2:26 ఖఓ ఇఆ÷ుకి (సుమారు 12:00 ంఓ ఎ÷ు) కనిపించనున్నది. నాసా ప్రకారం, చంద్రుడు భూమికి 90 శాతం దగ్గరగా ఉన్నప్పుడు సూపర్‌మూన్ సంభవిస్తుంది. సూపర్‌మూన్ అనే పదాన్ని ఖగోళ శాస్త్రవేత్త రిచర్డ్ నోల్లే 1979లో ఉపయోగించారు. ఫుల్ సూపర్‌మూన్‌లు సంవత్సరంలో ప్రకాశవంతమైన , అతిపెద్ద పౌర్ణమిగా ప్రసిద్ధి చెందాయి. ఇది సాధారణ చంద్రుని కంటే 30 శాతం ప్రకాశవంతంగా , 14 శాతం పెద్దదిగా కనిపిస్తుంది. పరిమాణం , ప్రకాశం గణనీయంగా ఎక్కువగా కనిపించినప్పటికీ, దృగ్విషయం సమయంలో వ్యత్యాసాన్ని చెప్పడం చాలా కష్టం.



ఆదివారం 18 ఆగస్టు 2024

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..

హైదరాబాద్

# వెస్ట్ బెంగాల్‌లో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసిన నిందితులను వెంటనే ఉరి తీయాలి :ఏబీవీపీ





**తెలంగాణ వీణ/ఓయూ:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఎంసీసీ గేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోల్కత్తాలోని ఆర్జీ కార్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డాక్టర్ పై జరిగిన క్రూరమైన అత్యాచారంకు వ్యతిరేకంగ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పృథ్వి తేజ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ అత్యాచారం ఎంతో బాధాకరం.అలాగే ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడం, దుండగులు, రౌడీలు పెరిగిపోయి ప్రభుత్వ అండతో మహిళలపై దాడులు చేయడం సరికాదన్నారు. డాక్టర్ అని చూడకుండా అతి కిరాతకంగా హింసించి అత్యాచారం చేసిన నిందితున్ని వెంటనే ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు.పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేక పోతున్న చేతగాని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలి. చేయకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రానున్న రోజుల్లో ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు. స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్స్ శ్రీహరి ,కమల్ సురేష్,సుమన్ శంకర్,రాజు మరియు యూనివర్సిటీ నాయకులు వికాస్ ,శివ శంకర్ ,రాజశేఖర్ ,నితీష్ , సాయి, సంఘవి, శివ రాణి,అమృత , స్వాతి ,రామని, అర్చన పాల్గొన్నారు

# బైక్ దొంగల ముఠాల అరెస్టు, రిమాండ్

**- 13 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**తెలంగాణ వీణ/ఓయూ:** ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బైక్ దొంగల ముఠాను, మరో ఇద్దరు నిందితులను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శనివారం ఓయూ పీఎస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్స్పెక్టర్ రాజేందర్ తో కలిసి ఏసిపి జగన్ వివరాలను వెల్లడించారు. మల్లాపూర్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ సమద్(41),సాహెరా(30) భార్యాభర్తలు. తమ మైనర్ కుమారులు ఇద్దరితో కలిసి గత కొంత కాలంగా ద్విచక్ర వాహనాల దొంగ తాలనకు పాల్పడుతున్నారు. దొంగిలించిన వాహనాలను విడి



భాగాలుగా చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పాటుగా నిజాంపేట కు చెందిన రాము(19), రాజేష్(19) ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నారు. ఈ మేరకు గత నెల 21న మాణికేశ్వర్నగర్కు చెందిన హిమాయత్ అలీ సమీపంలోని హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద తన ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసి మజీదులో నమాజు చేసుకుని వచ్చేసరికి బైక్ కనిపించలేదు. వెంటనే ఓయూ పీఎస్లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుతో సీసీ కెమెరాల ఆధారంగా ధర్యాప్తు చేపట్టిన పోలీసులుకు ఈ దొంగల ముఠాను చేదించి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 13 ద్విచక్ర వాహనాలను, కొన్ని వాహనాల విడిభాగాలను స్వాదీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. కాగా సాహెరా ఫరారీలో ఉందన్నారు. ఏసిపి జగన్ మాట్లాడుతూ ఇంటి ముందు పార్క్ చేసే వాహనాల పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. అవసరమైతే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు.

# ఫుట్ పాత్‌ల ఆక్రమణలు... నాలాలపైనే నిర్మాణాలు ....

- చోద్యం చూస్తోన్న అధికారులు....
- చర్యలు చేపట్టాలని కాలనీవాసుల ఫిర్యాదు...







**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులకు ఇరువైపుల ఫుట్ పాత్ లు ఆక్రమణకు గురవుతున్నాయి. దీంతో ఇక్కడి రహదారి నుంచి వచ్చిపోయే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మౌలాలీ ఎస్పీనగర్ నుంచి ఇసీఐఎల్ వరకు, ఇసీఐఎల్ చౌరస్తా నుంచి చక్రిపురం, సైనిక్ పురి నుంచి ఇసీఐఎల్ వరకు , చక్రిపురం నుంచి చర్లపల్లి వైపు వెళ్లే రహదారులన్ని అస్తవ్యస్థంగా మారుతున్నారు.రహదారులకు ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ లను అక్రమణలకు గురికావటంతో పరిస్థితి మరింత జఠిలంగా మారుతోంది. నిత్యం వేలాధి వాహానాలతో ఇక్కడి రహదారులన్నీ గజిబిజీగా ఉంటాయి. ఇక ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు రోడ్లను, నాలాలను ఆక్రమించుకుని వ్యాపారులు ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కుషాయిగూడ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పరిసరాల్లో రోడ్లను కబ్జా చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదు. ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో రహాదారులకు ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ లను నియంత్రించగలిగితే కొంతమేరకు ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తోందని పలువురు ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. కాగా కుషాయిగూడ మెయిన్ రోడ్ లోని నాలా కబ్జా చేసి నాలా లోపల నుండి గోడ నిర్మాణం చేసి స్లాబ్ నిర్మాణం చేపడుతుంటే కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి రోడ్లపైన నెలకొన్న నిర్మాణాలు శాశ్వతంగా తొలగించాలని ట్రాఫిక్ పోలీసులకు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులను కోరుతున్నారు. రోడ్లకు ఇరువైపుల వెలుస్తున్న షెడ్లను తొలగించాలని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరుతున్నారు.

# రాబోవు ఎన్నికల్లో అన్ని స్థానాలు భాజపా లక్ష్యం

**- జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ కట్ట భాగ్యలక్ష్మి**



**తెలంగాణ వీణ/ సిద్ధిపేట జిల్లా:** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా భాజపా ప్రణాళికలు రూపొందించిందని సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ కట్ట భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడుకు ముక్కుతాడు వేసినట్లే లోకల్ బాడీ ఎన్నికల్లో వేయాలని భావిస్తుంది అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల వల్లే గ్రామీణ ప్రాంత అభివృద్ధి సాధ్యమైందని. రాష్ట్రంలో అత్యధికంగా సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పిటిసి లను కైవసం చేసుకొని పల్లెల్లో పట్టు సాధించేందుకు భాజపా ప్రణాళిక రూపొందించిందని తెలిపారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిష్టానం ఆదేశిస్తే జెడ్పిటిసిగా పోటీ చేస్తానని కట్ట భాగ్యలక్ష్మి తెలిపారు.

# రుణ మాఫీ కానీ రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

**తెలంగాణ వీణ/మంథని :** రుణ మాఫీ కానీ రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. అప్లై చేసుకునే రైతులు పైన ఫారం నింపి మండల వ్యవసాయ అధికారికి సంబంధిత క్రింది పత్రాలు జత చేసి ఇవ్వగలరు. **జతపరచునవి :** రైతు సమాచార పత్రంతో పాటుగా(1) కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డులు పేరు సవరణ కోసం ఈ ఆధార్ తప్పనిసరి.(2) కొత్త online రేషన్ కార్డు(ఉన్నచో).(3) పట్టాదారు పాసు పుస్తకంలు.(4) రుణ ఖాతా పుస్తకంలు.(5) 09.12.2023 నాటి రుణ ఖాతా. వివరాల కోసం 01.12.2023 నుండి నేటి వరకు స్టేట్మెంట్ మొదలగునవికావలసినవని తెలిపారు..



# పట్నం మహేందర్ రెడ్డి శేరి సతీష్ రెడ్డి భేటీ



**తెలంగాణవీణ/కూకట్‌పల్లి:** మేడ్చల్ మల్కాజిగిరి ఇంచార్జ్ పట్నం మహేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసిన కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, మహేందర్ రెడ్డినీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కూకట్పల్లిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు, ఇకపై అధికారిక కార్యక్రమాలు, ఏమి జరిగినా ఇన్చార్జి మంత్రి , మహేందర్ రెడ్డి ,కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ , పాల్గొంటారని తెలిపారు.

# నేడే పద్మశాలి రాష్ట్ర ఎన్నికలు

**తెలంగాణ వీణ/హైద్రాబాద్:** పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు ఆదివారం జరుగనున్నాయి.తెలంగాణా లోని 26జిల్లాల్లో 97 పోలింగ్ భూత్ లలో పద్మశాలి కులస్తులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.పోటీలో ఉన్న బూర మల్లేష్.రాజ్ కుమార్ లు ముమ్మర ప్రచారాలు చేసుకున్నారు. కానీ పద్మశాలి సంఘం కు సమాజ సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర అధ్యక్షులు గా పోటీ చేస్తున్నామని,హైదారాబాద్ లో సంఘాన్ని నిర్మించి ఒకే సంఘాన్ని ఒకే పేరుతో నడిపిస్థామని,హామీ ఇచ్చారు.మాజీ సి ఎం కె సి ఆర్ హయం లో పెద కుటుంబాలకు ఆపదలో ఉన్న వారిని అదుకున్న వ్యక్తిని తప్పకుండా గెలిపించుకుంటమని,సంగారెడ్డి.సిద్ది పేట.మెదక్ నల్గొండ జిల్లాల నాయకులు హామీ ఇచ్చారు.

# బస్సు కిందికి దూసుకెళ్లిన ఆటో స్పాట్లోనే మృతి చెందిన విద్యార్థిని..

**తెలంగాణ వీణ/ఓయూ:** బాయ్ అమ్మ అంటూ స్కూలుకు బయలుదేరి అంతలోనే తిరిగిరాని లోకానికి వెళ్లిపోయిన సాత్విక.. ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సి గూడలో సుమారు 7.30 ప్రాంతంలో యాక్సిడెంట్ జరిగిందని సమాచారంతో మా పోలీసులు అక్కడకు వెళ్లి ఆక్సిడెంట్ కు కారణమైన టస్కర్ వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు కాచిగూడ ఏసిపి జగన్ తెలిపారు. ఓయూ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఏసిపి జగన్ మాట్లాడుతూ ఆర్టిసి బస్సు వెనకాల ఆటో ఉంది, ఆ ఆటోను రాష్ డ్రైవింగ్ తో టస్కర్ వాహనం ఆటోను ఢీకొట్టడంతో ఆటో బస్సు వెనకాల నుండి లోపలికి దూసుకొని వెళ్ళింది. దీంతో ఆటో డ్రైవర్ కు ,అందులో ప్రయాణిస్తున్న సాత్విక ( 16) తీవ్ర గాయాలవడంతో స్థానిక నాచారంలోని ఓ ప్రైవేటు హాస్పటల్ కు తరలించడం జరిగింది. సాత్విక హబ్సి గూడా లోని గౌతమ్ మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతుంది. హాస్పటల్లో చికిత్స పొందుతున్న సాత్విక మరణించినట్టుగా కొద్ది సేపటి క్రితం తెలిసింది. ఆటో డ్రైవర్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలిసింది. కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన టస్కర్ డ్రైవర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, సీసీ ఫుటేజీల ఆధారంగా సమాచారాన్ని సేకరిస్తామని కాచిగూడ ఏసిపి జగన్ తెలిపారు.





# కలకత్తాలో డాక్టర్‌పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- సిద్దిపేట జిల్లా చేర్యాల డివిజన్ కేంద్రంలో పెద్ద ఎత్తున( ఎస్ఎఫ్ఐ ) అధ్వర్యంలో ర్యాలీ**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ) చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ( పి జి కే ఆర్ )మెడికల్ కాలేజీ,పశ్చిమబెంగాల్ లో దారుణమైన సామూహిక అత్యాచారం పై న్యాయ విచారణ జరిపించాలని-"( ఎస్ ఎఫ్ ఐ ) అధ్వర్యంలో కొత్తబస్టాండ్ నుండి సినిమా టాకీస్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి నిందితుల్ని కఠినంగా శిక్షించాలనీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని ( ఎస్ ఎఫ్ ఐ )చేర్యాల డివిజన్ అధ్యక్షకార్యదర్శులు మైసగల రాహుల్ తాడూరి భరత్ కుమార్ లు డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా మహిళలకు రక్షణ లేకుండా



పోతుందని కఠిన చట్టాలని అమలు చేయాలని దేశవ్యాప్తంగా మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పాటు పడాలని సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే తత్కాలికంగా స్పందించి నిందితులని వదిలేస్తున్నారని మహిళా ముఖ్యమంత్రి ఉన్న చోట మహిళలకు



రక్షణ కరువవ్వడం బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో (సీఐటీయూ ) జిల్లా సహాయకార్యదర్శి ఇప్పకాయల శోభ ( ఎస్ ఎఫ్ ఐ )నాయకులు పుర్మా రాకేష్ రెడ్డి, విక్రమ్ రాజేశ్వరి , కళ్యాణి అంజలి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా రామగల్ల నరేష్ ఎన్నిక



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా చేర్యాల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన రామగాళ్ల నరేష్ సిద్దిపేట జిల్లాలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఐ సిద్దిపేట జిల్లా విస్తృతస్థాయి నిర్మాణ కౌన్సిల్ లొ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రామగల్ల నరేష్ ను ఎన్నిక చేసినట్టు సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ తెలియజేశారు ఈ సందర్భంగా రామగల్ల నరేష్ మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీలో క్రియాశీలక సభ్యునిగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నా ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి , ధన్యవాదాలు తెలిపారు ఈ జిల్లా నిర్మాణ కౌన్సిల్లో నన్ను కౌన్సిల్ సభ్యులుగా తీసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి కి అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ కి సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ కి నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క నాయకునికి కృతజ్ఞతలు తెలియజేశారు చేర్యాల మద్దూరు కొమరవెల్లి దూల్మిట్ట మండలాలలో పార్టీ నిర్మాణం కోసం కృషిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికై కృషి చేస్తానని తెలియజేశారు నాపై నమ్మకం ఉంచినాకు పార్టీ కౌన్సిల్ సభ్యునిగా అవకాశం కల్పించిన అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం)పరకాల అసెంబ్లీ కో కన్వీనర్‌గా అవనిగంటి సతీష్ నియామకం

**• సంగెం మండల బిజెపి యువ మోర్చా (బీజేవైఎం )నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానం • బీజేవైఎం పరకాల అసెంబ్లీ కో-కన్వీనర్ గా నియామక పత్రము అందించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర గొల్ల భరత్ వీర్ యాదవ్**

**తెలంగాణ వీణ/సంగెం, ఆగస్టు 17:** భారతీయ జనతా పార్టీ యువజన విభాగం అయినా భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం ) అసెంబ్లీ కో కన్వీనర్ గా సంగెం మండల పరిధిలోని ముమ్మిడివరం గ్రామానికి చెందిన అవనిగంటి సతీష్ ను నియమించడ మైనది. గతంలో సంగెం మండల యువ మోర్చా అధ్యక్షుడిగా పార్టీకి అందించిన సేవలను గుర్తించి పరకాల అసెంబ్లీ కో కన్వీనర్ గా బాధ్యతను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఈ నియామకానికి సహకరించిన వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి కి పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు కి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల భరత్ వీర్ యాదవ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ అలాగే రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను యువతకు చేరువ చేసిపార్టీ పట్టిష్టతకు కృషి చేస్తానని సతీష్ హామీ ఇచ్చారు.సతీష్ మాట్లాడుతూ..... భారతీయ జనతా పార్టీ రాజకీయ కార్యక్రమాలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా నిర్వహి స్తుందని, ఈ బాధ్యతలను నెరవేర్చేందుకు అటువంటి ఘట్టాలన్నీ పనిచేస్తాయన్నారు. రాజకీయాలకు అతీతంగా సామాజిక బాధ్యతలను ఎలా నిర్వర్తించాలో బీజేపీకి బాగా తెలుసునని, సమాజంలోని అన్ని వర్గాలను ముందుకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో విభిన్న కణాలను సృష్టించిందని, దీని ద్వారా సమాజంలోని వివిధ వర్గాలు బీజేపీతో ముడిపడి ఉన్నాయని అన్నారు. ప్రజల గుండెల్లో పార్టీకి చోటు కల్పించేలా రాష్ట్ర కన్వీనర్లు, కో-కన్వీనర్లు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీలోని ప్రతి విభాగం కష్టపడి పనిచేయాల్సిన సమయం ఇదేనని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రజలతో పోరాడాలని, సమాజంలోని వివిధ అణగారిన వర్గాల అభ్యున్నతికి సానుకూల దృక్పథంతో కృషి చేయాలని బీజేవైఎం నాయకులకు పిలుపునిచ్చారు.



## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహించే 4కె రన్‌లో పాల్గొనండి

**• వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**తెలంగాణ వీణ/హనుమకొండ, ఆగస్టు 17 :** వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నేడు (ఆదివారం) నిర్వహిస్తున్న 4కె పరుగులో యువత, విద్యార్థులు ఉత్సహంగా పాల్గోనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపు నిచ్చారు. ఈ పరుగుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరంమై వరంగల్ నగరంలో ప్రారిశ్రామిక అభివృద్దితో పాటు, వివిధ వ్యాపార కేంద్రాల ఎర్పాటు, వీటితో పాటు అతి త్వరితకాలంలో వరంగల్ ట్రై సిటి ఎడ్యూకేషన్ హబ్‌గా మారడంతో ట్రై సిటి పరిధిలో పాఠశాలల చదువు మొదలుకొని వైద్య, ఇంజనీరింగ్ లాంటి ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల కొసం యువత వారి సొంత పూర్లను వదిలి వరంగల్‌కు చేరు కుంటున్నారు. కాని చేరిన యువత, విద్యార్థులు కొంత మంది వ్యక్తుల స్వార్థం కారణంగా యువతకు మత్తు పదార్థాలకు బానిసలు మారుతున్నారు. దీనితో మత్తు పదార్థాల నిర్మూలించి మత్తు పదార్థాల రహిత వరంగల్ కమిషనరేట్‌గా గుర్తింపు తీసుకరావడంతో పాటు యువత మత్తు పదార్థాలకు దూరం చేసి, వారిలో భవిష్యత్తు చిరుగించడం కొసం మత్తు పదార్థాలపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో ఈ నేడు (ఆదివారం) రోజున ఉదయం 7గంటలకు వరంగల్ పోలీస్ పరెడ్ గ్రౌండ్ నుండి 4కె పరుగును ప్రారంభించబడుతుందని, మత్తు పదార్థాలను సమూలంగా నాశనం చేసే లక్ష్యంగా చేసే ఈ పరుగులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ కళాశాలు, పాఠాశాలు చెందిన విద్యార్థులు, స్థానిక యువత ఈ 4కె పరుగులో ఉత్సహం పాల్గోని, యువతలో స్పూర్థి నింపాలని పోలీస్ కమిషనర్ యువతకు సూచించారు. ఈ పరుగులో మొద టగా వచ్చిన ముగ్గురుకి 5వేలు, మూడువేలు, రెండు వేలు చోప్పున నగదు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని. ఈ పరుగులో జాతీయ స్థాయి క్రీడాకారులతో పాటు, తెలంగాణకు చెందిన ప్రముఖులు, కళాకారులు పాల్గోంటారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.



## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా రక్షా బంధన్..





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణ పరిది పాత గుండ్లపల్లి 2. అంగన్వాడి కేంద్రంలో రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. చిన్నారులు అన్నా చెల్లెలు కలిసి రాఖీలు కట్టారు..మిఠాయిలు పంచుకున్నారు. అంగన్వాడి టీచర్లు సోదరభావంతో రాఖీలు కట్టారు.. రాఖీ పండుగ శు భకాంక్షలు తెలుపుకున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బోస్‌కు పేరెంట్స్ కమిటీ ఆద్వర్యంలో ఘన సన్మానం

**తెలంగాణ వీణ/ఖమ్మం,ఆగస్ట్ 17:**ఖమ్మం నగరంలోని బొమ్మ కళాశాల నందు నిర్వహిస్తున్న తిరుమలా యపాలెం గురుకుల పాఠశాల/కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ బోస్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల వేణుగోపాల్ ఆద్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ బోస్ కు కమిటీ సభ్యులు ట్రెజరర్ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవి, సుధాకర్ మరియు ఉపాద్యాయులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.సత్య ప్రసాద్ రాజు,వైస్ ప్రిన్సిపాల్ పుల్లారెడ్డి మరియు లెక్చరర్లు,ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కలకత్తా డాక్టర్ హత్యాచారాన్ని నిరసిస్తూ పరకాలలో ఆర్.ఎం.పి పిఎంపిల ర్యాలీ, నిరసన

**తెలంగాణ వీణ/పరకాల, ఆగస్టు 17 :** కలకత్తాలోని ఆర్ జి కార్ మెడికల్ కాలేజీలో పీజీ విద్యార్థిని దారుణంగా అత్యాచారం చేసి హత్య చేయడం జరిగింది. దీనికి నిరసనగా ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేస్ అసోసియేషన్ పరకాల మండల్ శాఖ వారు ఈరోజు నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ కూడలి వరకు క్రోవత్తుల తో నిరసన ర్యాలీ చేయడం జరిగింది ఇందులో మండల అధ్యక్షులు బాబు రావు మాట్లాడుతూ ఈ సంఘటన జరగడం అత్యంత బాధాకరం ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకురావలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న వారు అధ్యక్షులు పైడిపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గడ్డం సర్వేశం, కోశాధికారి ఎండి యాకోబ్, మరియు కార్యవర్గ సభ్యులు గంద శ్రీనివాస్, తోట రవీందర్, రజనీకాంత్ అడప రాజ్ కుమార్ దిండి గల రమేష్ ఎండి పాషా మరియు గ్రామీణ వైద్యులు 30 మంది వరకు పాల్గొనడం జరిగింది.



69 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# రోహిత్‌తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభం

### - బంగ్లాతో తొలి టెస్టుకు టీమిండియా కీలక నిర్ణయం!!



భారత్–బంగ్లాదేశ్ మధ్య తొలి టెస్టు మ్యాచ్ చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో సెప్టెంబర్ 19 నుంచి జరగనుంది. భారత జట్టు టర్నింగ్ పిచ్‌ని సిద్ధం చేయగలదు. ఇలాంటి పరిస్థితుల్లో బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లు టీమ్ ఇండియా స్పిన్నర్లతో పోటీ పడే అవకాశం ఉంది. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ జట్ల మధ్య స్పిన్ బౌలింగ్ అతిపెద్ద అంశం అవుతుంది. ఇది సిరీస్‌లో కీలకమార్పును స్పష్టం చేస్తుంది. చెన్నై వేదికగా జరగనున్న తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చు. కెప్టెన్ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ తమ తుపాన్ బ్యాటింగ్‌తో టీమిండియాకు దూకుడు ఆరంభాన్ని అందించగలరు.బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ 3వ స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ 4వ స్థానంలో ఉంటాడు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్‌కు 5వ ర్యాంక్‌లో అవకాశం లభించవచ్చు. రిషబ్ పంత్ వికెట్ కీపర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో కూర్చోవలసి ఉంటుంది. కెప్టెన్ రోహిత్ శర్మ ధృవ్ జురెల్‌ను బలవంతంగా త్యాగం చేయవలసి వస్తుంది.బంగ్లాదేశ్‌తో చెన్నై వేదికగా జరగనున్న తొలి టెస్టు మ్యాచ్‌లో 6వ నంబర్‌లో బ్యాటింగ్ చేసే బాధ్యతను కేఎల్ రాహుల్‌కి అప్పగించారు. కేఎల్ రాహుల్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఆడనున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, సర్ఫరాజ్ ఖాన్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. కెప్టెన్ రోహిత్ శర్మ సర్ఫరాజ్ ఖాన్‌ను పక్కన పెట్టవచ్చు. బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరగబోయే తొలి టెస్టు మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 7వ నంబర్‌లో బ్యాటింగ్‌కు దిగి, బంతితో పాటు బ్యాట్‌తోనూ టీమ్‌ఇండియాకు బలం చేకూర్చాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్‌లకు అవకాశం ఇవ్వవచ్చు. డేంజరస్ స్పిన్ బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ నిష్ణాతులు. అక్షర్ పటేల్ ప్లేయింగ్ 11 నుంచి తప్పుకోవాల్సి రావొచ్చు. బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరగనున్న తొలి టెస్టు మ్యాచ్‌లో మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్‌లు ఫాస్ట్ బౌలర్లుగా టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకున్నారు. ఫాస్ట్ బౌలర్లు ఆకాష్ దీప్, ఖలీల్ అహ్మద్, అర్ష్‌దీప్ సింగ్ (జట్టులో ఎంపికైతే) ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం పొందలేరు. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టులో భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్ 11.. రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, కుల్దీప్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్.

# ద్రవిడ్ కొడుకు కళ్లు చెదిరే సిక్సర్



టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తనయుడు సమిత్ ద్రవిడ్ కళ్లు చెదిరే సిక్సర్‌తో ఆకట్టుకున్నాడు. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహరాజా ట్రోఫీలో మైసూర్ వారియర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న సమిత్.. బెంగళూరు బ్లాస్టర్స్‌తో శుక్రవారం జరిగిన తమ రెండో మ్యాచ్‌లో భారీ సిక్సర్ కొట్టాడు. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో మైసూర్ వారియర్స్ ముందుగా బ్యాటింగ్ చేసి నిర్ణీత 18 ఓవర్లలో 6 వికెట్లకు 182 పరుగులు చేసింది. ఎస్‌యూ కార్తీక్, సీఏ కార్తీక్ నిలకడగా ఆడారు. ఎస్‌యూ కార్తీక్ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన సమిత్ ద్రవిడ్.. జ్ఞానేశ్వర్ నవీన్ వేసిన ఏడో ఓవర్‌లో భారీ సిక్సర్ కొట్టాడు. ఈ ఓవర్ నాలుగో బంతిని నవీన్.. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ దిశగా షార్ట్ పిచ్ బాల్‌గా వేయగా.. సమిత్ లెగ్ సైడ్ అద్భుతంగా సిక్సర్ తరలించాడు. ఈ సిక్సర్‌కు అభిమానులతో పాటు ఆటగాళ్లు అవాక్కయ్యారు. కానీ ఆ మరుసటి బంతికే సమిత్ ఔటయ్యాడు. మొత్తం ఏడు బంతుల్లో ఏడు పరుగులే చేశాడు. ప్రస్తుతం సమిత్ ద్రవిడ్ సిక్సర్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. తండ్రికి తగ్గ తనయుడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అతి త్వరలోనే సమిత్ ద్రవిడ్ టీమిండియాకు ఆడుతారని జోస్యం చెబుతున్నారు. అనంతరం బెంగళూరు బ్లాస్టర్స్.. ఐదు బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. సమిత్ ద్రవిడ్.. ఈ టోర్నీ వేలంలో రూ. 50 వేల బేస్ ప్రైజ్‌కు అమ్ముడుపోయాడు. రెండు మ్యాచ్‌ల్లో వరుసగా 7 పరుగులే చేసి నిరాశపరిచాడు.

# వన్డేల్లో అరుదైన రికార్డ్ బ్రేక్ చేసిన ఐర్లాండ్ ఆటగాడు



వన్డే, టీ20 సిరీస్‌ల కోసం శ్రీలంక మహిళల జట్టు ఐర్లాండ్‌లో పర్యటించనుంది. మహిళల క్రికెట్‌లో, ఐర్లాండ్ జట్టు శ్రీలంక కంటే బలహీనంగా పరిగణిస్తుంటారు. శ్రీలంక ప్రస్తుత ఆసియా ఛాంపియన్. ఇటీవల చమ్రీ అటపట్టు సారథ్యంలోని టీమిండియా ఆసియాకప్ ఫైనల్లో భారత్‌ను ఓడించింది. అప్పటి నుంచి లంక జట్టు మనోబలం పెరిగింది. అయితే, ఈ పర్యటనలో ఐర్లాండ్ గట్టి పోటీ ఇచ్చింది. మొదట టీ20 సిరీస్‌లో 1–1తో సమం చేసి ఇప్పుడు వన్డేల్లోనూ ఓడించింది. వన్డే సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌కు చెందిన ఓర్లా ప్రెండర్‌గ్రాస్ట్ బాల్, బ్యాటింగ్‌తో తుఫాన్ సృష్టించింది. 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో, 22 ఏళ్ల ఓర్లా ప్రెండర్‌గ్రాస్ట్ శ్రీలంక నుంచి విజయాన్ని కొల్లగొట్టింది. మొదట బంతితో అద్భుతాలు చేసి ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ తన సత్తా చాటింది. టాస్ గెలిచిన ఐర్లాండ్ శ్రీలంక జట్టును ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. దీంతో లంక జట్టు 261 పరుగుల లక్ష్యాన్ని అందుకుంది. ఈ సమయంలో ఓర్లా 8 ఓవర్లు బౌలింగ్ చేసి 25 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టింది. అలాగే, బ్యాటింగ్‌కు దిగిన ఆమె 107 బంతుల్లో అజేయంగా 122 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చి చరిత్ర సృష్టించింది. ఛేజింగ్‌కు దిగిన ఐర్లాండ్ జట్టు 20 పరుగులకే తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత, జట్టు స్కోరు 69పై రెండవ దెబ్బ, 119 వద్ద మూడో దెబ్బ తగిలింది. ఆ తర్వాత ఓర్ల బ్యాటింగ్‌కు వచ్చింది. ఆ తర్వాత, ఐర్లాండ్ వికెట్ మరొక ఎండ్ నుంచి క్రమం తప్పకుండా పడిపోతుంది. ఆమె ఒక ఎండ్ నుంచి పరుగులు చేస్తూ జట్టును విజయ స్థానానికి తీసుకెళ్లింది. చివరి 3 ఓవర్లలో ఐర్లాండ్ 30 పరుగులు చేయాల్సి ఉండగా చేతిలో 3 వికెట్లు మాత్రమే మిగిలాయి. ఆ తర్వాత 2 ఫోర్లు, ఒక సిక్సర్ తో మ్యాచ్‌ను మలుపు తిప్పింది. చివరి ఓవర్ రెండో బంతికి సింగిల్ తీసి మ్యాచ్ గెలిపించింది. ఐర్లాండ్ మహిళల జట్టు తొలిసారిగా వన్డేలో శ్రీలంకను ఓడించింది. ఇది మాత్రమే కాదు, ఐర్లాండ్ జట్టు మొదటిసారి 200 కంటే ఎక్కువ స్కోరును ఛేజ్ చేసింది. ఓర్లా ప్రెండర్‌గ్రాస్ట్ తన కెరీర్‌లో తొలి సెంచరీని నమోదు చేసింది. ఇది కాకుండా, ఓర్లా ప్రెండర్‌గ్రాస్ట్ ఛేజింగ్ సమయంలో నంబర్ 4 వద్ద లేదా తర్వాత బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అత్యధిక పరుగులు చేసిన రెండవ మహిళా క్రికెటర్‌గా నిలిచింది. మరోవైపు శ్రీలంక బ్యాట్స్‌మెన్ విష్మీ గుణరత్నే కూడా తన పేరిట ఓ రికార్డు సృష్టించింది. అతను తన కెరీర్‌లో మొదటి సెంచరీని సాధించింది. 98 బంతుల్లో 101 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీ చేసిన మూడో శ్రీలంక మహిళా బ్యాట్స్‌మెన్‌గా నిలిచింది. వీరితో పాటు చమరి అటపట్టు, చమనీ సెనెవిరత్న మాత్రమే సెంచరీలు చేయగలిగారు.

# రెజ్లర్ బజరంగ్ పునియా దుశ్చర్య

### - జాతీయ జెండా పోస్టర్‌పై కాళ్లుపెట్టిన పునియా



రెజ్లర్ బజరంగ్ పునియా తీరు విమర్శల పాలైంది. సోషల్ మీడియా వేదికగా రెజ్లర్ తీరును తీవ్రంగా తప్పుపడుతున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో రజతం పతకం కోల్పోయి.. తీవ్ర మనస్తాపంతో వినేష్ ఫోగట్ భారత్‌కు తిరిగొచ్చింది. శనివారం ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. అక్కడ సాటి క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున ఆమెకు స్వాగతం పలికారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే వినేష్ ఫోగట్‌ను ఓపెన్ టాప్‌లో ర్యాలీగా తీసుకెళ్తుండగా సాటి రెజ్లర్ బజరంగ్ పునియా.. కారు కేబిన్‌పై ఉన్న జాతీయ జెండాపై కాళ్లు వేశారు. చూడకుండా వేశారో.. తొందరపాటులో అలా జరిగిందో తెలియదు గానీ%ౌ% ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జాతీయ జెండాను అవమానించారంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు. పునియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిస్ 2024 ఒలింపిక్స్‌లో వినేష్ ఫోగట్ మహిళల 50 కేజీల ఈవెంట్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 100 గ్రాముల అధిక బరువు ఉన్న కారణంతో ఆమె అనర్హతకు గురైంది. దీంతో బంగారు పతకం మిస్ అయ్యానంటూ ఆవేదన వ్యక్తం చేసింది. కనీసం సిల్వర్ ఇవ్వాలని కాస్(%జూూ%)ను అభ్యర్థించింది. కానీ అందుకు నిరాకరించారు. వినేష్‌కు భారతీయులంతా అండగా నిలిచారు.

# జెర్సీలు మార్చుకున్న మను, కైఫ్..




భారత స్టార్ షూటర్ మను భాకర్ ఢిల్లీలో మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్‌తో కలిసి జెర్సీలను మార్చుకున్నారు.గురువారం నాడు కైఫ్, భాకర్ తమ ఆటోగ్రాఫ్ ఉన్న జెర్సీలను మార్చుకున్నారు. పారిస్ ఒలింపిక్స్ 2024లో భారతదేశం సాధించిన పతక విజయాన్ని కలిసి జరుపుకున్న మను భాకర్ అలాగే మిగిలిన భారత బృందం దేశభక్తి మూడ్ లో ఉన్నారు. బోట్ సహ వ్యవస్థాపకుడు అమన్ గుప్తా కూడా ఈ కార్యక్రమానికి హాజరై మను భాకర్‌తో కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. లండన్ 2012లో భారత కాంస్య పతక విజేత కూడా హాజరై మహ్మద్ కైఫ్ తో కలిసి చిత్రాలను క్లిక్ చేశాడు. ఢిల్లీ హోటల్‌లో వేడుకకు ముందు లోక్ కళ్యాణ్ మార్గ్ లోని ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో భారత బృందం సమావేశమైంది. పారిస్ ఒలింపిక్స్ 2024లో పాల్గొన్న భారత బృందాన్ని ప్రధాని మోదీ సత్కరించారు. భారత పురుషుల హాకీ జట్టు, అమన్ సెహ్రావత్ తమ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీకి సంతకం చేసిన జెర్సీని బహుమతిగా అందించారు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత మను భాకర్, సరబ్జోత్ సింగ్, అమన్ సెహ్రావత్, స్వప్నిల్ కుసాలే, విజేత హాకీ జట్టు సభ్యులతో ప్రధాని మోదీ ఫోటోలు దిగారు.ప్రధాని మోదీ భారత ఒలింపిక్ బృందాన్ని ప్రశంసించారు. మూడవసారి రాష్ట్రపతి అయిన తర్వాత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి చేసిన మొదటి ప్రసంగంలో క్రీడలలో భారత అథ్లెట్ల ప్రదర్శనను ప్రశంసించారు. “నా ప్రియమైన దేశప్రజలారా, ఈ రోజు మనం పారిస్ ఒలింపిక్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న యువతను కలిగి ఉంది. 140 కోట్ల మంది భారతీయుల తరపున, నేను మా అథ్లెట్లందరినీ అభినందించాలనుకుంటున్నాను. మేము కొత్త కలలు, సంకల్పాలతో ముందుకు సాగుతాము. మా నిరంతర కృషితో వాటిని సాధిస్తాము. మరికొద్ది రోజుల్లో మన పారా అథ్లెట్లు కూడా పారిస్‌కు వెళతారు. పారిస్ లో రెండు కాంస్య పతకాలు సాధించిన పిస్టల్ షూటర్ మను భాకర్‌తో సహా పలువురు అగ్రశ్రేణి క్రీడాకారులు, భారత హాకీ జట్టు సభ్యులు గురువారం ఉదయం దేశ రాజధానిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. వీరిలో స్టార్ గోల్ కీపర్ పిఆర్ శ్రీజేష్ కూడా ఉన్నారు. అతను ఇటీవల జట్టు కాంస్య పతకాన్ని గెలుచుకున్న తర్వాత రిటైరయ్యాడు. పారిస్ ఒలింపిక్స్‌లో భారతదేశం మొత్తం ఆరు పతకాలతో (ఐదు కాంస్యం, ఒక రజతం) ముగిసింది, మొత్తం పతకాల పట్టికలో దేశం 71వ స్థానంలో నిలిచింది.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024




# ప్రభాస్‌తో హను రాఘవపూడి మూవీ

- పూజా కార్యక్రమాలతో ప్రారంభం



వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ తర్వాత సినిమాను ప్రారంభించారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఆయన హీరోగా రానున్న సినిమా మొదలైంది. నేడు పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నారు. పూర్తిస్థాయి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఇప్పటికే విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రం కోసం మూడు పాటలు కూడా కంపోజ్ చేసినట్లు హను రాఘవపూడి ఓ సందర్భంలో తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్‌ను తీసుకుంటున్నట్లు వచ్చిన రూమర్స్‌ను ఆమె ఇటీవలే ఖండించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని పేర్కొన్నారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అని ఆయన అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# మెల్‌బోర్న్ ఫిలిం ఫెస్టివల్‌కు రామ్‌చరణ్


- 14 ఏళ్ల తరవాత రావడం ఆనందంగా ఉందని వ్యాఖ్య



ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరుగుతోన్న 'ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'కు గౌరవ అతిథిగా రామ్‌చరణ్ హాజరయ్యారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకుగాను 'ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్'గా అంతర్జాతీయ వేదికపై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆరెంజ్' రోజులను గుర్తుచేసుకున్నారు. 14 ఏళ్ల క్రితం 'ఆరెంజ్' సినిమా కోసం ఆస్ట్రేలియాలోని ఈ ప్రదేశానికి వచ్చాను. అది నా మూడో చిత్రం. 30 రోజులు చిత్రీకరణ ఇక్కడే జరిగింది. షూటింగ్ పూర్తయి భారత్‌కు వెళ్లే సమయంలో భావోద్వేగానికి గురయ్యాను. ఇక్కడి ప్రజల ప్రేమను, ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ మంది ఇండియన్స్ ఇక్కడ కనిపిస్తున్నారు. నా హోం టౌన్‌కు వచ్చినట్లు అనిపిస్తోంది. మీ అందరినీ చూస్తుంటే ఆనందంగా ఉంది. భారతీయ చిత్రపరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉంది. మీ అందరి వల్లే ఇది సాధ్యమైంది. ఈ ఈవెంట్ ఎప్పటికీ ప్రత్యేకమే' అని చెప్పారు. ఆస్ట్రేలియాలో మన జాతీయ జెండాను ఎగురవేసిన రామ్ చరణ్.. అక్కడ అభిమానులతో కలిసి ఫొటోలు దిగారు. వాళ్లతో కలిసి సరదాగా సమయాన్ని గడిపారు. ప్రస్తుతం ఈ హీరో 'గేమ్ ఛేంజర్' తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో ఇది రానుంది. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. డిసెంబర్‌లో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 22 నుంచి ఓటీటీలోకి కల్కి

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి అధికారికంగా ఓ ప్రకటన వెలువడింది. ఆగస్టు 22 నుంచి దీని హిందీ వెర్షన్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఇక ఇదే తేదీ నుంచి తెలుగు, తమిళంతో సహా మిగతా భాషల్లోనూ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. కథేంటంటే: కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్–కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ – కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!




# మాస్ హీరోగా కనిపించడమే ఇష్టం అంటున్న నాని

పక్కింటి కుర్రాడిలా కనిపించే నాని అష్టా చమ్మా చిత్రంతో హీరోగా పరిచయమయ్యాడు. ఆ తరువాత, ఈగ చిత్రంతో ఏకంగా దర్శకధీరుడు రాజమౌళి చిత్రంలో నటించే ఛాన్స్‌ను కొట్టేశాడు. ఆ తరువాత నానికి వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. ఎవడే సుబ్రమణ్యం, భీమిలి కబడ్డి జట్టు, అలా మొదలైంది, పిల్లా జమిందార్, భలే భలే మగాడివోయ్,జెర్సీ, నేనులోకల్, ఎమ్‌సీఎ, నిన్నుకోరి, శ్యామ్ సింగరాయ్, దసరా వంటి విజయాలను తన ఖాతాలో వేసుకున్నాడు.ఆయన ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సరిపోదా శనివారం చిత్రంలో నటిస్తున్నాడు.. ఈ నెలలోనే ఆ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేచురల్‌స్టార్‌గా పక్కింటి కుర్రాడిగా కనిపించే నానికి లవ్‌స్టోరీస్, ఫ్యామిలీఎంటర్‌టైనర్ చిత్రాలే ఇప్పటి వరకు హిట్స్‌ను తీసుకొచ్చాయి. అయితే నానికి మాత్రం తను మాస్ హీరోగా మాస్ ఎంటర్‌టైనర్ సినిమాలు చేయాలని కోరిక. అందుకే ఆ తరహా సినిమాలు వీ, దసరా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలను చేసి తన కోరిక తీర్చుకున్నాడు. అయితే ఆ చిత్రాలు నానికి అంతగా సంతృప్తి నివ్వలేదు. అందుకే సరిపోదా శనివారం తరువాత వరుసగా మూడు మాస్ సినిమాల్లో నాని కనిపించబోతున్నాడు. ప్రస్తుతం హిట్ 2 చిత్రంలో అర్జున్ సర్కార్‌గా కనిపిస్తున్న నాని త్వరలో మరో రెండు చిత్రాల్లో మాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న నాని ఆ తరువాత సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి అంగీకరించాడు. ప్రస్తుతం సుజిత్ పవన్‌కళ్యాన్‌తో ఓజీ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా తరువాత నానితో చేయబోయే సినిమా వుంటుంది. అయితే ఈ చిత్రంలో నాని ఫెరోషియాస్, యాంగ్రిమెన్‌గా ఫుల్ మాస్ హీరోగా కనిపించబోతున్నాడట. ఈ విషయాన్ని నానినే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలియజేశాడు. అంతేకాదు తనను ఇలా ఓ మాస్ హీరోగా చూడాలన్న తన అభిమానుల కోరిక కూడా ఈ సినిమాతో తీరబోతుందని అంటున్నాడు నాని.













Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written